



మేడేను పురస్కరించుకుని ధర్మవరంలో ర్యాలీ చేస్తున్న సిపిఎం, సిపిఐ నాయకులు

సమస్యల పరిష్కారానికి పోరాటమే మార్గమని కార్మికులు నినదించారు. మేడే సందర్భంగా సోమవారం నాడు జిల్లా వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లోనూ సిపిఎం, సిఐటియు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జెండాలను ఎగురవేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలని నినదించారు. ఐక్య పోరాటలతో కార్మిక వ్యతిరేక పాలకులకు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.

పోరాటమే మార్గం...!



పుట్టపర్తిలో జెండాను ఆవిష్కరిస్తున్న ఎం.ఇంతియాజ్

◆ ఘనంగా మేడే వేడుకలు

◆ వాడవాడలా ఎర్రజెండా రెపరెపలు

హక్కుల సాధనకు పోరాటాలే మార్గం : ఎంఇంతియాజ్

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

కార్మికుల హక్కుల పరిరక్షణకు పోరాటాలే మార్గమని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.ఇంతియాజ్ పిలుపునిచ్చారు. సోమవారం నాడు పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం సమీపంలో సిపిఎం, సిఐటియు, మున్సిపల్ కార్మిక సంఘం నాయకుల ఆధ్వర్యంలో మేడే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిపిఎం, సిఐటియు జెండాలను ఎగరవేశారు. ఈ సందర్భంగా ఇంతియాజ్ మాట్లాడుతూ చికాగో నగరంలో 8 గంటల పని కోసం సాగించిన పోరాటంలో అసవులుబాసిన అమరవీరుల త్యాగానికి గుర్తుగా మేడే వేడుకలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పోరాటాలు చేసి సాధించుకోన్న 49 కార్మిక చట్టాలను నేడు కేంద్రం కుదించి 4 కోడ్‌లగా విభజించి కార్మికుల కడుపుకొట్టాలని చూస్తోందన్నారు. రైతాంగ హక్కుల కోసం ఢిల్లీలో రైతులు చేసిన పోరాటం స్ఫూర్తిగా తీసుకుని కార్మికులు పోరాటాలు చేసి కార్మిక చట్టాలను సాధించుకోవాలన్నారు. కార్మికులు పెట్టుబడిదారులకు మధ్య నిరంతర పోరాటాలు తప్పవన్నారు. పెట్టుబడిదారులకు లక్ష కోట్లు సబ్సిడీ రాయితీలు ఇస్తున్న కేంద్రం కార్మికుల హక్కులను కాల రాయాలని చూస్తోందన్నారు. పోరాటాల ద్వారానే మున్సిపల్ కార్మికులు తమ హక్కులు సాధించుకుంటున్నారన్నారు. నిత్యావసర వస్తువుల ధరలు నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయన్నారు. రాష్ట్రంలో 10 లక్షల ఎకరాల భూమి ఉందని వాటిని పేదలకు పంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, సిఐటియు నాయకులు రామకష్ణ, పైపల్లి గంగాధర్, మున్సిపల్ కార్మిక సంఘం నాయకులు నరసింహులు, పెద్దన్న, రామయ్య, గోవిందు, నరసింహులు, సాయి తదితరులు పాల్గొన్నారు.

మండలస్థాయిలోనే పరిష్కారం చూపాలి

కలెక్టర్ అరుణ్‌బాబు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

ప్రభుత్వం స్పందన కార్యక్రమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మండల, డివిజన్ స్థాయిలోనే అర్జీలకు పరిష్కారం చూపేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అరుణ్ బాబు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో స్పందన అర్జీలను 109 మందితో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్‌తో పాటు డిఆర్‌ఒ కొండయ్య, ఆర్డీవో భాగ్యరేఖ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ డివిజన్, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వివిధ అంశాలను అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందన కార్యక్రమానికి జిల్లాస్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలన్నారు. కొత్త జిల్లా కావడంతో కొన్ని శాఖల అధికారులు రెండు జిల్లాలను చూడాల్సి వస్తుందన్నారు. అలాంటి అధికారులు ఒకవారం అనంతపురం ఇంకొకవారం పుట్టపర్తికి రావాలన్నారు. ఎక్కువగా రెవెన్యూ,



అర్జీదారునితో మాట్లాడుతున్న కలెక్టర్ అరుణ్‌బాబు

పంచాయతీరాజ్, గహ నిర్మాణ శాఖలకు సంబంధించిన అర్జీలు ఎక్కువగా వస్తున్నాయని, ఎక్కువగా రీ ఓపెనింగ్ అవుతున్నాయని, గ్రీవెన్స్‌లో పరిష్కారం అయ్యే విధంగా ఒక సీనియర్ అసిస్టెంట్‌ను అన్ని శాఖలు ప్రత్యేకంగా నియమించుకోవాలన్నారు. కిందస్థాయిలోనే పరిష్కరిస్తే, పైస్థాయి వరకు అర్జీదారులు రారన్నారు. జగనన్నకు చెపుదాం అనే కార్యక్రమానికి మన జిల్లాకు సీనియర్ ఐపీఎస్ అధికారి చక్రధర్, ప్రభుత్వం నియమించిందని 3వ తేదీ వస్తున్నారని, స్పందన పై అధికారులందరూ సన్నద్ధం కావాలన్నారు. ప్రభుత్వ ప్రాధాన్యత పనులు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, వైఎస్ఆర్ హెల్త్ క్లీనిక్‌లు, నిర్మాణాలు ఆగస్టు 30 లోపు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మంగళవారం ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ అజైయ్ జైన్ జిల్లాకు రానున్నారని 11 గంటలకు కలెక్టరేట్ లో సమావేశం ఉంటుందని గహ నిర్మాణాలపై ఆ శాఖ అధికారులు, ఎంపీడీవోలతో సమీక్షిస్తారని అందుకు అధికారులందరూ సిద్ధంగా ఉండాలన్నారు. డ్వామా పరిధిలో వివిధ పనులకు సంబంధించి 7 కోట్లు బిల్లులు సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సిపిఓ విజయ్‌కుమార్, గహ నిర్మాణ శాఖ పీడీ చంద్రమౌళిరెడ్డి, డిఆర్‌డిఎ పీడీ నరసయ్య, పిఆర్ ఎస్ఇ గోపాల్ రెడ్డి, వ్యవసాయ అధికారి సుబ్బారావు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

బాధ్యతలు చేపట్టిన డీఎస్పీలు

పుట్టపర్తి డీఎస్పీగా వాసుదేవన్..

పుట్టపర్తి అర్బన్ : పుట్టపర్తి సబ్ డివిజన్ పోలీస్ అధికారిగా వాసుదేవన్ బాధ్యతలు చేపట్టారు. గతంలో పనిచేసిన యశ్వంత్ నుంచి బాధ్యతలు స్వీకరించారు. నూతన డీఎస్పీ కడప దిశ డీఎస్పీ ఉంటూ పుట్టపర్తికి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన యశ్వంత్ చిత్తూరు జిల్లా చంద్రగిరికి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన డీఎస్పీ వాసుదేవన్ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ ధ్యేయంగా పని చేస్తామన్నారు. ప్రజలు ఏ సమస్య ఉన్న నేరుగా తనవద్దకే రావచ్చు అన్నారు.

కదిరి డీఎస్పీగా ఎం.శ్రీలత

కదిరి టౌన్ : కదిరి పోలీస్ సబ్ డివిజన్ డీఎస్పీగా ఎం.శ్రీలత సోమవారం నాడు బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేస్తున్న డీఎస్పీ భవ్య కిషోర్ బదిలీపై వెళ్లడంతో ఆమె స్థానంలో రాజమండ్రి సౌత్ డీఎస్పీగా విధులు నిర్వహిస్తున్న ఎం.శ్రీలత వచ్చారు. బాధ్యతల స్వీకరణ అనంతరం ఆమె మాట్లాడుతూ రాయలసీమ ప్రాంతానికి



పుట్టపర్తి డీఎస్పీ వాసుదేవన్



కదిరి డీఎస్పీ ఎం.శ్రీలత



హిందూపురం డీఎస్పీ కంజాక్షన్

చెందిన తనకు ఈ ప్రాంత సమస్యలు తెలుసున్నారు. డివిజన్‌లో శాంతి భద్రతల పరిరక్షణకు కోసం పటిష్ట చర్యలు తీసుకుంటామని చెప్పారు. అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని చెప్పారు.

హిందూపురం డీఎస్పీగా కంజాక్షన్

హిందూపురం : హిందూపురం పోలీస్ సబ్ డివిజన్ రెగ్యులర్ డీఎస్పీగా కంజాక్షన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. కొత్త జిల్లాలో హిందూపురం సబ్ డిబిజన్‌గా ఏర్పాటు అయినప్పటి నుంచి ఇప్పటి వరకు ఇన్‌ఛార్జి డీఎస్పీలే పరిమితం అయ్యారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం డీఎస్పీల సాధారణ బదిలీలలో భాగంగా హిందూపురం సబ్ డివిజన్‌కు రెగ్యులర్ డీఎస్పీగా కంజాక్షన్‌ను నియమించారు. బాధ్యతలు చేపట్టిన డీఎస్పీ మాట్లాడుతూ హిందూపురం నియోజకవర్గం గతంలో జరిగిన ప్రస్తుత పరిస్థితులను అవగాహన చేసుకుని అసాంఘిక శక్తులను రూపుమాపేందుకు అన్ని చర్యలూ తీసుకుంటామని చెప్పారు.



హిందూపురంలో నిరసన తెలుపుతున్న టిడిపి నాయకులు

జగన్ పాలనలో అందరికీ అన్యాయమే..

నిరసన కార్యక్రమంలో టిడిపి నాయకులు

ప్రజాశక్తి-హిందూపురం

నాలుగేళ్ల వైసిపి పాలనలో రాష్ట్రంలో ప్రజలందరికీ అన్యాయమే జరిగిందని టిడిపి నాయకులు తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు తొక్కి పెట్టిన జగనాసుర పాలనను అంతమొందించాలని పేర్కొంటూ సోమవారం టిడిపి నాయకులు పెనుకొండ రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జగన్ ప్రతిమతో రావణాసుర ప్లకార్డులను తగలబెట్టే ప్రయత్నం చేయగా, పోలీసులు అడ్డుకున్నారు. దీంతో ఆగ్రహంతో వాటిని చింపి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జగన్ అక్రమ ఆస్తుల కేసులో నిందితుడుగా 16 నెలల పాటు జైలు శిక్ష అనుభవించారన్నారు. రాష్ట్రంలో ఇసుక, మద్యం, మైనింగ్, మాఫియాలు నడుస్తోందన్నారు. వైకాపా ప్రభుత్వ పాలనపై ప్రజల్లో ఎంత అసంతప్తితో ఉన్నారనన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి అంబికా లక్ష్మీనారాయణ, పట్టణ అధ్యక్షులు డిఈ రమేష్ కుమార్, రాష్ట్ర కార్యదర్శులు కొల్లకుంట అంజినప్ప, రామాంజినమ్మ, రూరల్ మండల కన్వీనర్ అశ్వర్థ రెడ్డి, అసెంబ్లీ అధ్యక్షులు బాబా ఫక్రొద్దీన్, రాష్ట్ర బిసి, తెలుగు మహిళా కార్యదర్శులు బేవినహల్లి ఆనంద్, అమర్నాథ్, పరిమళ, వెంకటరమణ, సీనియర్ నాయకులు నెట్టప్ప, రాము, మొద శివకుమార్, కౌన్సిలర్లు సతీష్ కుమార్, రాఘవేంద్ర, దుర్గా నవీన్, ఐటీడీపీ అధ్యక్షులు నజీర్ అహ్మద్, పార్లమెంట్ కార్యదర్శి ఆదినారాయణ, నందీష్ పార్లమెంటు లీగల్ సెల్ అధ్యక్షులు శివశంకర్, నాయకులు దాదా పీర్, కొట్నూర్ నాగభూషణ, రామకష్ణారెడ్డి, హనుమంత రాయుడు, షబ్బీర్, అమీన్, అశోక్, అబూబకర్, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

కార్మికులందరూ నిబద్ధతతో వ్యవహరించాలి

ప్రజాశక్తి-హిందూపురం

ప్రతి కార్మికుడు హక్కులతో పాటు బాధ్యతలను గుర్తించి నిబద్ధతతో వ్యవహరించాలని అదనపు జిల్లా జడ్జి శైలజ సూచించారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ఏపీఎస్‌ఆర్టీసీ గ్యారేజ్ ఆవరణంలో న్యాయ విజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సదస్సులో ఎడిజె పాల్గొని మాట్లాడారు. ఎంతోమంది కార్మిక నేతల త్యాగాలఫలితంగా ప్రస్తుతం కార్మిక దినోత్సవం జరుపుకుంటున్నట్లు చెప్పారు. వత్తిలో నైపుణ్యాన్ని మెలకువలను పెంపొందించుకొని ముందడుగు వేయాలని ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. ప్రతి కార్మికుడు కార్మిక చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డిపో మేనేజర్ శ్రీనివాసరావు, ఆర్టీసీ స్టాండింగ్ కౌన్సిల్ జిఆర్ సిద్దు, న్యాయవాదులు కళావతి, పార్వతి, రవికుమార్, లోక్ అదాలత్ శారద, లైజనింగ్ అధికారి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



న్యాయ విజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న ఎడిజె శైలజ

కేతిరెడ్డి అక్రమాలను బట్టబయలు చేస్తాం

టిడిపి ధర్మవరం ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్

ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అవినీతి, అక్రమాలన్నింటినీ బట్టబయలు చేస్తామని ధర్మవరం టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి పరిటాల శ్రీరామ్ తెలిపారు. జగనాసుర అవినీతి కార్యక్రమం పేరుతో టీడీపీ చేపట్టిన నిరసన కార్యక్రమాన్ని పోలీసులు అడ్డుకున్నారు. దీంతో టిడిపి కార్యాలయంలోపలే నిరసన తెలిపారు. నిరసనలో భాగంగా జగన్ పదితలలతో ఉన్న బొమ్మను చూపతూ జగనాసుర అవినీతి, నేరచరిత్రలోని ఒక్కొక్క అంశాన్ని చదువుతూ, ఒక్కొక్క తల చించుతూ ప్రజలకు వివరించారు. అనంతరం పరిటాల శ్రీరామ్ మాట్లాడుతూ కార్మికుల హక్కుల కోసం ప్రాణాలర్పించిన అమరవీరులను స్మరించుకునే రోజు రాష్ట్రంలో రాక్షస పాలన గురించి మాట్లాడుకునే దౌర్భాగ్యం వచ్చిందన్నారు. రాష్ట్రంలో లిక్కర్, ఇసుక, మట్టి మాఫియాలు విచ్చలవిడిగా రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రత్యేకించి ధర్మవరంలో ఇసుక మాఫియా స్థానిక ఎమ్మెల్యే కనుసన్నల్లో జరుగుతోందన్నారు. ధర్మవరంలో సామాన్యుడు ఇళ్లు కట్టుకోలేని పరిస్థితిలో ఉన్నారన్నారు. బెంగుళూర్లో చిత్రావతి నది ఇసుకకు డిమాండ్ ఉందంటే ఏ మేర ఇసుక రవాణా జరుగుతుందో తెలుసుకో వచ్చన్నారు. అక్రమ లేఅవుట్లు వేసి సామాన్యులను మోసం చేస్తున్నారన్నారు. టీడీపీ ప్రభుత్వం వచ్చాక కేతిరెడ్డిని వదిలేదిలేదని ఇసుక, మట్టి మాఫీయాలపై సిట్ వేస్తామన్నారు. తుంపర్తి, మోటుమర్ల గ్రామాల రైతులు తమ గోడును ముఖ్యమంత్రికి విన్నవించుకోవడానికి వెళ్తే వారిని సెక్యూరిటీ ద్వారా పక్కకు నెట్టేసి వెళ్లిపోవడం దారుణం అన్నారు. రైతులకు ఇలాంటి పరిస్థితిరావడానికి ఎమ్మెల్యే కేతిరెడ్డి కారణం అని ఆగ్రహం వ్యక్తంచేశారు. మాజీ మంత్రి, ముఖ్యమంత్రి బాబాయ్ వైఎస్.వివేకాహత్య కేసులో అసలు నిందితులకు శిక్ష పడాలన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చింతలపల్లి మహేశ్ చౌదరి, నాగూర్‌హుస్సేన్, పురుషోత్తంగౌడ్, అంబటిసనత్, సాహెబ్బీ, బీబీ, పరిశేసుధాకర్, చిన్నరూ విజయ్ చౌదరి, గంగారపు రవి, గోసలశ్రీరాములు, ఓంకార్, సంగాలబాలు, హోటల్ మారుతిస్వామి, జంగం నరసింహులు పాల్గొన్నారు.



ధర్మవరంలో నిరసన తెలుపుతున్న పరిటాల శ్రీరామ్, టిడిపి నాయకులు

పుష్పమండపంపై ఊరేగిన లక్ష్మీచెన్నకేశవుడు

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్



పుష్పమండప సేవలో పాల్గొన్న ప్రముఖులు

చెన్నకేశవస్వామి బ్రహ్మోత్సవాలలో భాగంగా ఐదవ రోజు సోమవారం చెన్నకేశవ స్వామి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేకంగా అలంకరించి పుష్ప మండపంపై ఊరేగించారు. పట్టణ పురవీధుల్లో ఉదయం ప్రత్యేకంగా అలంకరించిన పుష్ప మండపంపై శ్రీదేవి, భూదేవి సమీతుడైన చెన్నకేశవస్వామి ఉత్సవ విగ్రహాలను ఊరేగించారు. ఈ ఊరేగింపులో చెన్నకేశవునికి అడుగడుగునా 'భక్తులు పూజలు చేయించి తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం రాత్రి స్వామివారి కల్యాణోత్సవాన్ని వేదమంత్రాల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్నమయ్యసేవా మండలి అధ్యక్షుడు పొరాళ్లపుల్లయ్య శిష్యబందం అన్నమయ్య నగరసంకీర్తనలను ఆలపించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ దాశెట్టిసుబ్రమణ్యం, డైరెక్టర్లు పొరాళ్లపద్మావతి, సత్రశాల సత్యనారాయణ, జగ్గా జయలక్ష్మీ దాడితోట సునీత, సౌందర్యలహరి, గిర్రాజుమహాలక్ష్మీ ఈఓ వెంకటేశ్వర్లు, అర్చకులు కోనేరాచార్యులు, భానుప్రకాశ్, పాల్గొన్నారు. మంగళవారం ఉదయం శేషవాహనం, సాయంత్రం గజవాహనాలపై చెన్నకేశవుడు ఊరేగనున్నట్టు. ఆలయ ఈవో తెలిపారు.

బిజెపి పతనం కర్నాటక ఎన్నికల నుంచే ప్రారంభం

పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు

ప్రజాశక్తి-హిందూపురం



విలేకరులతో మాట్లాడుతున్న గిడుగు రుద్రరాజు

బిజెపి పతనం కర్నాటక ఎన్నికల నుంచే ప్రారంభం అవుతుందని ఎపి పిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు అన్నారు. కర్నాటక ఎన్నికల ప్రచారానికి వెళుతూ శ్రీసత్యసాయి జిల్లా హిందూపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాలాజీ మనోహర్ నివాసంలో ఆయన మీడియాతో మాట్లాడారు. కర్ణాటక సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయ డంఖా మోగిస్తుందన్నారు. ఎఐసిసి సూచనల మేరకు కర్ణాటక సరిహద్దులోని తెలుగు ప్రజలను ప్రభావితం చేసి మెజార్టీ సీట్లు సాధిస్తామన్నారు. 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఏపీలో పొత్తు లేకుండా కాంగ్రెస్ పార్టీ సింగిల్‌గా పోటీ చేస్తుందన్నారు. చంద్రబాబు ఊసరవెల్లి రాజకీయాలను ప్రజలు నమ్మే స్థితిలో లేరని ఎద్దేవా చేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌కు ఏపీ ప్రజలు మరో అవకాశం ఇవ్వరన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐసిసి మెంబర్ కెటీ శ్రీధర్, కాంగ్రెస్ నాయకులు బాలాజి మనోహర్, అమనూల్లా, మూనూస్, జమీల్ తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ కళాశాలలో జాబ్‌మేళా

హిందూపురం : పట్టణంలోని బాలికల పాలిటెక్నిక్ కళాశాలలో సోమవారం నాడు జాబ్‌మేళాను నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఈసిఈ విభాగంలో ఐదు మంది, సివిల్ విభాగంలో ఇద్దరు ఉద్యోగాలకు ఎంపిక అయినట్లు కళాశాల ప్రిన్సిపల్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి, కళాశాల ప్రాంగణ నియామకాలలో మొత్తం 7 మంది విద్యార్థులు ఉద్యోగాలు సాధించడం సంతోషంగా ఉందన్నారు. ఈజాబ్ మేళాకు స్థానిక విప్రో ఎంటర్‌ప్రైజస్ ప్రైవేట్ లిమిటెడ్ హెచ్‌ఆర్ రామకష్ణ ముఖ్య అతిథిగా పాల్గొని ఎంపికైన విద్యార్థులను అభినందించి ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక సిబ్బంది టి.శ్రీనివాసులు, హరినాథ్ బాబు, సుమతి, మారుతీరావు ఊర్మిళ పాల్గొన్నారు.

జగన్‌ది అధికార వ్యామోహం

టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

కన్నతండ్రి హెలీక్యాప్టర్లో మృతి చెందితే దహన సంస్కారాలు జరిపించాల్సి ఉండగా అధికార వ్యామోహంతో ముఖ్యమంత్రి కూర్చీకోసం పాకులాడిన వ్యక్తి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి అని కదిరి టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి కందికుంట వెంకటప్రసాద్ విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా తెలుగుదేశం పార్టీ అధిష్టానం పిలుపుమేరకు జగన్నాసుర రక్త చరిత్ర, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టే విధంగా సోమవారం నాడు టిడిపి ఆధ్వర్యంలో నిరసనకు పిలుపునిచ్చారు. కదిరిలో ఈకార్యక్రమంపై పోలీసులు ఆంక్షలు విధించారు. ఈ మేరకు గృహ నిర్బంధంలో ఉన్న కందికుంట విలేకరులతో మాట్లాడుతూ జగన్మోహన్‌రెడ్డి తల్లీ,చెల్లిని పక్కన పెట్టుకుని అధికారంలోకి వచ్చిన తరువాత వారినే పక్కన బెట్టాడన్నారు. రాష్ట్రంలో రాజారెడ్డి సంస్కృతితో పాలన సాగిస్తున్నారని చెప్పారు. సొంతచిన్నాన వైఎస్.వివేకానంద రెడ్డిని హత్య చేసిన నిందితులను కాపాడే ప్రయత్నం చేయడం దుర్మార్గం అన్నారు. చిన్నాన్న మతిపై ముఖ్యమంత్రి ఎందుకు నోరమెదపడం లేదని ప్రశ్నించారు. తల్లీ, చెల్లెలకే న్యాయం చేయని జగనన్న ప్రజలకు ఏ విధంగా న్యాయం చేస్తారో చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకు రాష్ట్రంలో రాక్షస పాలన సాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమం, ప్రజాభివద్ధి కోసం టిడిపి పోరాటం సాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు బండారు మనోహర్ నాయుడు, పట్టణ బీసీ అధ్యక్షులు కెబి.నాగప్ప, పట్టణ అధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, రాజశేఖర్ బాబు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యత పాటించాలి

ఛైర్‌పర్సన్ ఇంద్రజ

ప్రజాశక్తి-హిందూపురం

పురపాలక సంఘంలో చేపట్టిన అభివృద్ధి పనుల్లో గుత్తేదారులు తప్పనిసరిగా నాణ్యత పాటించాలని మున్సిపల్ ఛైర్‌పర్సన్ ఇంద్రజ పేర్కొన్నారు. సోమవారం పట్టణ పరిదిలోని ముదిరెడ్డిపల్లి ఐటిఐ కళాశాల వద్ద రూ.39 లక్షలతో చేపట్టిన డిస్పోజల్ డ్రైనేజ్ పనులను ఇంజినీర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గుత్తేదారులకు, ఇంజినీర్లకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నాగమణి, డిఈఈ నీరజ, ఎఈ నాగేంద్ర, కాంట్రాక్టర్ రంగనాథ్ తదితరులు పాల్గొన్నారు.

వేసవి బడి ప్రారంభం

పట్టణంలోని త్యాగరాజనగర్‌లో ఉన్న మార్గదర్శి విద్యానికేతన్ నిర్వాహుకులు కె. సాయికళ, కె.మాళప్ప దంపతుల ఆధ్వర్యంలో హెల్పింగ్ హాండ్స్ గ్రూప్ సభ్యులు సాఫ్ట్ వెర్ ఇంజనీర్ శ్రీదర్ గౌడ్, భగీరధీస్ నవీన్, బి.అంజప్ప సౌజన్యంతో నిర్వహిస్తున్న 25వ రజతోత్సవ ఉచిత వేసవిబడిని ఛైర్‌పర్సన్ ఇంద్రజ సోమవారం ప్రారంభించారు. వేసవి సెలవులలో నెల రోజుల పాటు కరాటే, కంప్యూటర్, యోగ, నత్యాలు, చిత్రలేఖనం, సంగీతం తదితర విధ్యలలో తర్ఫీదు ఇవ్వడం అభినందనీయం అన్నారు. అనంతరం దాత ముద్దిరెడ్డిపల్లి పట్టుచీరల వ్యాపారి ఎ సి నాగరాజు అందించిన పలకలు, బలపాలు పంపిణీ చేశారు. దాతలు శ్రీవారి జ్యువెల్లరీస్ ఎంఎస్. ప్రకాష్, బాలికల కాలేజీ లెక్చరర్ బి.విజయలక్ష్మిలు విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల నిర్వహకులతో పాటు దాతలు శ్రీధర్ గౌడ్, నవీన్, దయానంద్, శివ కుమార్, అర్ వి రాజు, డాన్స్ మాస్టర్ మంజు, గణేష్, రామకష్ణ, తేజస్విని, నందిని పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న ఛైర్‌పర్సన్ ఇంద్రజ






పెనుకొండ యూ.టి.ఎఫ్ కార్యాలయంలో మే డే నిర్వహిస్తున్న దృశ్యం, ధర్మవరం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జెండా ఆవిష్కరిస్తున్న ఈయూ నాయకులు, కొత్తచెరువు, కనగానపల్లిలో కార్మిక దినోత్సవం నిర్వహిస్తున్న వివిధ సంఘాల కార్మికులు

కార్మిక వ్యతిరేకి బిజెపి..

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు



మే డే సందర్భంగా జెండా ఆవిష్కరణ చేస్తున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

ప్రజాశక్తి-పరిగి

కార్మిక చట్టాలను రద్దుపరిచి వారికి వ్యతిరేకంగా చట్టాలను రూపొందిస్తున్న బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేకి అని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు పేర్కొన్నారు. మే డే సందర్భంగా సోమవారం పరిగి మండలంలోని కొడిగెనహళ్లి ప్రీ కాల్ బి మిల్లు వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిర్మించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మికులు, రైతుల హక్కులను కాలరాసేలా కార్పొరేట్ సంస్థలకు మద్దతిస్తూ కార్మిక నూతన చట్టాలను తీసుకొస్తుందకు ప్రయత్నిస్తుందన్నారు. బిజెపి విధానాలను కార్మికులు వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. అనంతరం జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, మిల్లు వర్కర్స్ యూనియన్ నాయకులు జయరాం రెడ్డి, రాము పాల్గొన్నారు. పరిగి మండల కేంద్రంలో మండల సిఐటియు ఆధ్వర్యంలో ఆశా, అంగన్వాడీ, పంచాయతీ కార్మికుల ఆధ్వర్యంలో ఊరేగింపు నిర్వహించి జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పరిగి మండల సిఐటియు నేత నాగరాజు, లింగారెడ్డి, పలు సంఘాల నాయకులు పాల్గొన్నారు.

హక్కుల సాధన కోసం ఉద్యమం: సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్

హిందూపురం: నాడు కార్మికులు ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి సాధించుకున్న హక్కులను కాపాడుకునేందుకు నేడు కార్మికులు ఐక్య పోరాటాలు చేయాల్సిన సమయం వచ్చిందని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఈఎస్.వెంకటేష్ అన్నారు. సోమవారం పట్టణంలో 137వ మేడే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయం ఆవరణం, మార్కెట్ యార్డు, పలు ఆటో స్టాండ్ వద్ద, సిఐటియు కార్యాలయం వద్ద సిఐటియు జెండా ఆవిష్కరించారు. అనంతరం వేలాది మంది కార్మికులు ఇందిరా పార్కు నుంచి పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అందుకూర్ సర్కిల్ లో జరిగిన బహిరంగ సభకు పట్టణ కార్యదర్శి నరసింహప్ప అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ఈఎస్.వెంకటేష్, జిల్లా అధ్యక్షులు జెడ్డీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎనిమిది గంటల పనిదినం అనే హక్కు ఏదైతే దాడికి గురికాబోతోందో దానిని కాపాడుకోవడానికి ఉద్యమించాలన్నారు. నూతన సోషలిస్టు సమాజాన్ని నిర్మించటానికై పోరాటాలను మరింత ఉధృతం చేయటానికి ఏకమవుదాం. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఉషారాణి, ప్రీకాట్ 'బి' మిల్ యూనియన్ అధ్యక్షులు జయ రామిరెడ్డి, సీనియర్ నాయకులు సదాశివ రెడ్డి, నందీష్, లక్ష్మయ్య, హనుమంత రాయుడు, సిఐటియు భగత్ సింగ్ ఆటో యూనియన్ హిందూపురం పట్టణ కార్యదర్శి రామకృష్ణ, నాయకులు రామాంజనేయులు, అంజినప్ప, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ప్రాజెక్టు కార్యదర్శి శిరీష, సెక్టర్ నాయకురాలు లావణ్య, మీనాక్షి, గీతా వాణి, నాగమ్మ, శైలమ్మ, వరలక్ష్మి, విజయలక్ష్మి, పద్మక్క, ఆశా వర్కర్స్ యూనియన్ హిందూపురం పట్టణ కార్యదర్శి మమత, నాయకురాలు జ్యోతి, నసీమా, జబీనా, జానకి మున్సిపల్ యూనియన్ కార్యదర్శి జగదీష్, సీనియర్ నాయకులు ఆనంద్, గురునాథ్ పాల్గొన్నారు. అదే విధంగా ఎఐటియుసి, ఇతర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ, ర్యాలీలు చేపట్టారు. తుమకుంట పారిశ్రామిక వాడ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం ఘనంగా జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఒపిఓబిఆర్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.శ్రీనివాసులు, తిమ్మన్న గంగి రెడ్డి పాల్గొని ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి షేక్ షమీమ్ తాజ్, కార్మిక సంఘం ఉపాధ్యక్షులు పి.బాబు, నాయకులు దేవరాజు, నరసింహమూర్తి, అనిల్, రామప్ప, జయమ్మ, ఈశ్వరప్ప తదితరులు పాల్గొన్నారు. హిందూపురం వ్యవసాయ మార్కెట్ యార్డులో మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్, వైసిపి మాజీ సమన్వయ కర్త కొండూరు వేణుగోపాల్ రెడ్డిలు పాల్గొని జెండా ఆవిష్కరించారు.

శ్రమను ప్రోత్సహిస్తేనే సమగ్రాభివృద్ధి:యూ.టి.ఎఫ్

పెనుకొండ: ఆంధ్రప్రదేశ్ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(యూ.టి.ఎఫ్) శ్రీసత్యసాయి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం పట్టణంలోని యూ.టి.ఎఫ్. ప్రాంతీయ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్.జయచంద్రా రెడ్డి అధ్యక్షతన మే డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్పొరేటీకరణను ప్రోత్సహిస్తున్నాయన్నారు. విద్య, వైద్య రంగాలను కార్పొరేటీకరణ చేస్తుందని, అందులో భాగంగానే ఉద్యోగ, కార్మికులకు నష్టం కలిగించే కార్మిక చట్టాలను రద్దు చేస్తుందని, దీనిని పూర్తిగా వ్యతిరేకించాలన్నారు. ప్రధాన కార్యదర్శి కె.నాగేంద్ర మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రమను ప్రోత్సహించకుండా వివిధ రూపాల్లో కొత్త చట్టాలను తెస్తూ, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, కర్షకులకు నష్టం చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిపిఎస్ ను రద్దు చేయకపోగా జి.పి.ఎస్ తీసుకొచ్చిందని దీని వల్ల ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టం కలుగుతుందని దీంతో జి.పి.ఎస్ ను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షుడు కె.భూతన్న, సహాధ్యక్షుడు జి.హెచ్.బాబు, కోశాధికారి ఎం.సుధాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎం.ఎ.మారుతీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శులు ఈ.నారాయణస్వామి, కె.చంద్రశేఖర్, సీపీఎస్ కన్వీనర్ జి.సి.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల హక్కుల కోసం ఐక్యంగా ఉద్యమించాలి

ధర్మవరం టౌన్: ప్రపంచ మే డే వేడుకలను పట్టణంలో సీపీఎం, సీపీఐ, సిఐటియు, పలువురు కార్మికులు ఘనంగా నిర్వహించుకున్నారు. సోమవారం ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకొని పట్టణంలోని వామపక్షాలతో పాటు ఆర్టీసీ యూనియన్ నాయకులు, ఆటో, తోపుడుబండ్ల, మున్సిపల్, చేనేత, అంగన్వాడీ కార్మికులు, హమాలీ, పలు యూనియన్ల నాయకులు ఆయా కార్యాలయాల వద్ద, ఆటో స్టాండ్ వద్ద జెండాను ఆవిష్కరించారు. సీపీఎం ఆధ్వర్యంలో నాయకులు పోలా రామాంజనేయులు, జంగాలపల్లి పెద్దన్న, ఎస్ హెచ్ బాషా, అయూబ్ ఖాన్, ఆదినారాయణ, తదితరులు జెండా ఆవిష్కరించారు. అనంతరం అంగన్వాడీ కార్యకర్తలు, పారిశుద్ధ్య కార్మికులు, తదితరులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. అలాగే టీడీపీ కార్యాలయ ఆవరణలో నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ జెండా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాటాడుతూ కార్మికుల హక్కుల కోసం ఉద్యమాలు చేపట్టడానికి తాము ముందుంటామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కమతం కాటమయ్య, ఫణికుమార్, చిం తలపల్లి మహేశ్ చౌదరి, పురుషోత్తంగౌడ్, నాగూర్ హుస్సేన్, బొట్టు కిష్ట, గరుగు వెంగప్ప, తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఆర్టీసీ డిపో ఎదుట ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మే డే వేడుకలను కార్మికులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీటీడీ సత్యసాయి జిల్లా అధ్యక్షుడు నాగార్జునరెడ్డి, సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, డిపో అధ్యక్ష, కార్యదర్శులు ఎన్.నరసింహులు, డిపో ముఖ్యసలహాదారు శ్రీరాములు, రీజినల్ నాయకులు నరసింహులు, ఛైర్మన్ సుమో శీన, ఎస్సీ, ఎస్టీ డిపో కార్యదర్శి సుబ్రహ్మణ్యం, డిపో కార్యదర్శి మల్లికార్జున పాల్గొన్నారు. కదిరి గేటు వద్ద సీపీఐ ఆధ్వర్యంలో మే డే నిర్వహించారు. సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి మధు జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకా చలపతి, రమణ, వెంకటనారాయణ, బి.వెంకటస్వామి, జేవీ రమణ, సలక రాజా, పోతులయ్య, తదితరులు పాల్గొన్నారు.

కార్మిక చట్టాలను కాపాడుకుందాం:సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఓబులు

మడకశిర రూరల్: కార్మిక చట్టాలను కాపాడుకోవాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షుడు జి.ఓబులు పిలుపునిచ్చారు. మడకశిర పట్టణంలోని ఐసిడిఎస్ కార్యాలయం వద్ద సోమవారం అంగన్వాడీ, ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఓబులు పాల్గొని జెండా ఆవిష్కరించారు. అనంతరం ఐసిడిఎస్ కార్యాలయం నుంచి వైఎస్సార్ సర్కిల్ వరకూ ర్యాలీ చేపట్టి మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా ఓబులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల హక్కులను కాలరాస్తున్నాయన్నారు. ఎన్నో పోరాటాలు చేసి సాధించిన కార్మిక చట్టాలను మోడీ ప్రభుత్వం సవరణ చేస్తుందని మండపడ్డారు. అంతేకాకుండా గ్యాస్, పెట్రోల్ డీజిల్ ధరలు విపరీతంగా పెంచారన్నారు. మోడీ కార్పొరేట్ కంపెనీలు, అదానీ, అంబానీకా మేలు చేస్తున్నాడన్నారు. ఐసిడిఎస్‌కు పౌష్టికాహారం అందించే బడ్జెట్లో 33శాతం తగ్గించారని తెలిపారు. రాష్ట్రంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు ఉద్యమం చేస్తుంటే సీఎం జగన్ ముందస్తు అరెస్టులు చేయిస్తూ అణచివేయడాన్ని ఖండిస్తున్నామన్నారు. మే డే సందర్భంగా కార్మికులు, ఉద్యోగులు ఐకమత్యంగా ఉద్యమించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ఆశా, అంగన్‌వాడీ శ్రీరామిరెడ్డి పథకం కార్మికులకు మూడు నెలల జీతాలు ఇవ్వలేదన్నారు. వారికి కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఇప్పటికైనా కార్మిక వ్యతిరేక విధానాలను మార్చుకోవాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నాయకుడు రామాంజనేయులు, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు, వీరేష్, అంగనవాడీ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు ఉషారాణి, ఆశా వర్కర్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, సౌభాగ్య, నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

పెనుకొండ: పట్టణంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా జరిగాయి. తెలుగు రాష్ట్ర భారీ వాహనాల డ్రైవర్స్, క్లీనర్స్ హక్కుల సాధన సమితి ఘనగిరి బ్రాంచ్ వద్ద ముఖ్యఅతిథి ఏ.జి.పి, సీనియర్ న్యాయవాది ఎం.భాస్కర్ రెడ్డి జెండాను ఆవిష్కరించి మే డే గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రాష్ట్ర భారీ వాహన డ్రైవర్స్, క్లీనర్స్ హక్కుల సాధన సమితి కమిటీ సభ్యులు, భారీ వాహన డ్రైవర్స్, క్లీనర్స్ పాల్గొన్నారు.

కనగానపల్లి: సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు బత్తల కదిరప్ప ఆధ్వర్యంలో సోమవారం మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కదిరప్ప జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో భవణ నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు లక్ష్మీనారాయణ, మల్లికార్జున, ఓబులేసు, అంకే సుబ్రమణ్యం, రాము, ఈశ్వరయ్య, మణికంఠ, స్వచ్ఛభారత్ కార్మికులు నాగరాజు, వన్నూరప్ప, మారెప్ప, నాగరాజు, లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

ఓబులదేవరచెరువు: స్థానిక బియ్యం గోదాము వద్ద సీఐటీయూ నాయకులు, హమాలీలు, కార్మికుల ఆధ్వర్యంలో జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ నాయకులు మాట్లడుతూ మే డే స్ఫూర్తిని కొనసాగిస్తూ ఏటా మే ఒకటో తేదీన కార్మిక దినోత్సవ వేడుకలు నిర్వహిస్తుంటారన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు రమణ, మండల అధ్యక్షుడు కుళ్లాయప్ప, మండల కార్యదర్శి శ్రీరాములు, మహిళా కార్యకర్త కాంతమ్మ, పంచాయతీ కార్మికులు, పూసల సంఘం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

గాండ్లపెంట: స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద సోమవారం పారిశుద్ధ కార్మికులు, ఆశా కార్యకర్తలు, హమాలీలు జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సర్పంచి ఎస్.రహమతుల్లా మాట్లాడుతూ మే డే ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కేకే రాజారెడ్డి, పారిశుద్ధ కార్మికులు, అక్కులప్ప, నరసింహులు, కదిరప్ప, ఆంజనేయులు, ఆశా వర్కర్లు, హమాలీలు, తదితరులు పాల్గొన్నారు

బుక్కపట్నం: మే డే పురస్కరించుకొని బుక్కపట్నంలో సిఐటియు ఆధ్వర్యంలో అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు, కార్మికులు గ్రామంలో ర్యాలీ నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. స్థానిక గణేనాయక్ స్థూపం వద్ద సిఐటియు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఇంతియాజ్ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమాన పనికి సమాన వేతనం, కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి బ్యాళ్ల అంజి, అంగన్వాడీ మహిళా అధ్యక్షురాలు నాగమణి, సిఐటియు నాయకులు, రామదాసు, సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

సోమందేపల్లి: స్థానిక ఎన్టీఆర్ సర్కిల్‌లో అంగన్వాడీ జిల్లా కోశాధికారి శ్రీదేవి అధ్యక్షతన సోమందేపల్లి మండల సిఐటియు, కెవిపిఎస్, చేనేత, వ్యవసాయ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మే డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పెద్దన్న జెండాను ఆవిష్కరించి మే డే ప్రాధాన్యతను తెలిపారు. ఈ కార్యక్రమంలో సోమందేపల్లి శాఖ కార్యదర్శి రాజగోపాల్, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు హనుమయ్య, జిల్లా సహాయ కార్యదర్శి వెంకటేష్, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రంగప్ప, ఆవాజ్ మండల అధ్యక్ష, కార్యదర్శులు చాంద్‌బాషా, మాబు, సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేశులు, సోషల్ మీడియా కన్వీనర్ శ్రీకాంత్, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు గంగరాజు, బెస్త కిష్టప్ప, కుమ్మర కిష్టప్ప, రంగనాథ, ఈడిగ నాగరాజు, భవన నిర్మాణం కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నాగభూషణ, రవి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బాలస్వామి, సిపిఎం సానుభూతిపరులు అనిల్‌కుమార్, నాగరాజు, గోవిందప్ప, ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

బత్తలపల్లి: స్థానిక 4 రోడ్ల కూడలిలో సిపిఐ ఆధ్వర్యంలో హమాలీ యూనియన్ కార్యాలయం వద్ద చేనేత సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జింకా చలపతి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కమతం కాటమయ్య, బండల వెంకటేశ, గుండా ఓబిలేసు, హమాలీ యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన ఎర్రజెండా

పెనుకొండ: మే డే సందర్భంగా సోమవారం పట్టణంలోని సిఐటియు, నగర పంచాయతీ కార్యాలయాలు, సివిల్ సప్లై హమాలీ గోదాము, ఆటో స్టాండ్ల వద్ద జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా మాజీ, తాజా కార్యదర్శులు హరి, రమేష్ మాట్లాడుతూ సామ్రాజ్యవాదం మీద కార్మిక వర్గం పోరాడి సాధించిన విజయానికి ప్రత్యేక రోజు మేడే మే డే అని తెలిపారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించిన అమరవీరులకు లాల్ సలాం అంటూ ప్రపంచ వ్యాప్తంగా కార్మిక వర్గం నేడు మే డే జరుపుకొంటుందన్నారు. కొత్త హక్కులను సాధించుకోవడం మాట ఎలా ఉన్నా ఉన్న హక్కులను కాపాడుకోవాలంటే కార్మిక వర్గం సంఘటితమై మే డే స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల అధ్యక్షుడు బావమ్మ, సిఐటియు మండల కార్యదర్శి బాబావలి, తిప్పన్న, మహబూబ్ బాషా, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకురాలు అలివేలమ్మ, ఆటో యూనియన్ నాయకులువజ్రం నాగప్ప, మురళి, నగర పంచాయతీ యూనియన్ నాయకులు, చిన్న వెంకటేష్, తిప్పన్న, నరసింహులు, ముత్యాలు, సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు ఓబులేసు, హనుమంతు, వలి, సలీం, భవన నిర్మాణ కార్మికుల యూనియన్ నాయకులు మహేష్, శ్రీరాములు పాల్గొన్నారు.

కొత్తచెరువు: కార్మికుల చట్టాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్వీర్యం చేశాయని వీఆర్ఏల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.పెద్దన్న తెలిపారు. మే డే సందర్భంగా స్థానిక నెహ్రూ విగ్రహం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులకు కనీస వేతనాలు అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. తమ సమస్యలను పరిష్కరించాలని ఉద్యమాలు చేసినా పట్టించుకోవడం లేదన్నారు. ఉద్యమాలను అణగదొక్కి కార్మికుల హక్కులను అణచివేస్తున్నారన్నారు. వీఆర్ఏలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలకు పనికి తగ్గ వేతనాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి గంగాధర్, మండల వీఆర్ఏల సంఘం అధ్యక్షుడు శివప్రసాద్, కార్యదర్శి సాయి, వీఆర్ఏలు చిన్నయ్య, గంగాధర్, చంద్రబాబు, నరసింహులు, హమాలీ యూనియన్ నాయకులు జయరాం, శంకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు

ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో..

కదిరి: కదిరి డిపోలో ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి పి.శంకరప్ప ఆధ్వర్యంలో మే డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఎంప్లాయిస్ యూనియన్ జోనల్ నాయకులు కె.కష్ణయ్య జెండాను ఆవిష్కరించి గౌరవ వందనం చేశారు. అనంతరం కష్ణయ్య మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా నాయకులు సివిపి ఆర్ఎస్ రెడ్డి, జిసిఎస్ నాయుడు, పిఈ ఖాన్, ఎన్ఎం బాషా, సుధీందర్, రమణ, డిపో కోశాధికారిరి హరికుమార్, టిజెపి నాయుడు, ఎన్‌బి రెడ్డి, అనిల్, ఎంజే రెడ్డి, రవి నాయక్, ఎస్‌వి రత్నం, సలాం బాషా తదితరులు పాల్గొన్నారు.

కదిరిటౌన్ : కదిరి పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్, అంగన్‌వాడీ, వ్యవసాయ, ఆటో రిక్షా కార్మికులు, హమాలీలు మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో నాలుగు చోట్ల ఎర్ర జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జి.ఎల్. నరసింహులు, జగన్మోహన్, రామ్మోహన్, ముస్తాక్, బాబ్‌జాన్, కష్ణానాయక్, నారాయణ, ఫాజిల్, అంగన్‌వాడీ యూనియన్ నాయకులు మాబున్నీసా, సరోజ, మాధవి, సుమలత, హమాలీ యూనియన్ నాయకులు శివ, ఫక్రుద్దీన్, రాము, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు తిరుపాల్, జనార్ధన్, బాలకష్ణ, రాజు, తదితరులు పాల్గొన్నారు.



అనంతపురం ప్రజాశక్తి సాహితీ సంస్థలో మేడే వేడుకలు నిర్వహిస్తున్నదృశ్యం

ప్రజాశక్తి ఆధ్వర్యంలో మేడే వేడుకలు

అనంతపురం కలెక్టరేట్ : ప్రజాశక్తి సాహితీ సంస్థ ఆధ్వర్యంలో మేడే వేడుకలు ఘనంగా నిర్వహించారు. నగరంలోని బళ్లారి రోడ్, ఇండస్ట్రీయల్ ఎస్టేట్‌లోని పాత విఆర్ఎల్ గోడౌన్ వద్ద ఉన్న ప్రజాశక్తి కార్యాలయంలో ప్రజాశక్తి ఎడిషన్ మేనేజర్ ఎన్.వేణుగోపాల్, డెస్క్ ఇన్‌ఛార్జి టి.శివప్రకాశ్ ఆధ్వర్యంలో మేడే జెండాను ఎగురవేశారు. అనంతరం కార్యాలయం ఎదుట మైదానంలో క్రికెట్ పోటీలు నిర్వహించారు. సిబ్బంది పాత్రికేయులు ఇందులో ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మేనేజర్ మేడు ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి జిల్లా ఇన్‌ఛార్జి మురళి, సిబ్బంది డేవిడ్, రవిచంద్ర, సుధాకర్, రామాంజినేయులు, చెన్నకేశవులు, గిరి, ఫ్రాన్సిస్, రవి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి



విద్యుదాఘాతంతో మృతిచెందిన ఎద్దు

ధర్మవరం టౌన్: పట్టణంలోని కేతిరెడ్డి కాలనీలో సోమవారం విద్యుదాఘాతంతో ఓ ఎద్దు మృతి చెందింది. కాలనీ సమీపంలో రైతు శ్రీనివాసరెడ్డి ఎద్దును తోలుకెళ్తుండగా కిందకు తెగి పడిన విద్యుత్ వైరును ఎద్దు తొక్కడంతో అక్కడికక్కడే మృతిచెందింది. దీంతో రూ. 60వేలు నష్టం వాటిల్లినట్టు రైతు వాపోయాడు. విద్యుత్ వైరు తెగి కిందపడి వారమైందని, ఈ విషయాన్ని ట్రాన్స్‌కో అధికారులకు తెలిపినా పట్టించుకోలేదని స్థానికులు వాపోయారు. ట్రాన్స్ కో అధికారుల నిర్లక్ష్యానికి మూగజీవి బలైందని మండిపడ్డారు. అనంతరం రైతుతో పాటు స్థానికులు ఎన్ఎస్ గేటు వైపు వెళ్లే రహదారిపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ఈ విషయం తెలుసుకున్న టూ టౌన్ పోలీసులు అక్కడికి చేరుకుని విషయం తెలుసుకొన్నారు. అలాగే ట్రాన్స్‌కో ఏఈని అక్కడికి పిలిపించి మాట్లాడారు. అనంతరం న్యాయం చేస్తామని రైతుకు చెప్పి ధర్నా విరమింపజేశారు.

ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తికి గాయాలు

ధర్మవరం టౌన్: పట్టణంలోని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సోమవారం ద్విచక్ర వాహనం ఢీ కొనడంతో గొట్లూరు గ్రామానికి చెందిన నారాయణస్వామి తీవ్రంగా గాయపడ్డారు. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. మండలంలోని గొట్లూరు గ్రామానికి చెందిన నారాయణస్వామి పని నిమిత్తం పట్టణానికి వచ్చాడు. ఈ క్రమంలో గాంధీనగర్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద రోడ్డు దాడుతుండగా ధర్మవరం పట్టణం వైపు నుంచి రైల్వేస్టేషన్ వెళ్తున్న ద్విచక్ర వాహనం ఢీకొంది. ఈ ప్రమాదంలో నారాయణస్వామికి తీవ్రంగా గాయపడగా స్థానికులు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం అనంతపురం తరలించారు. నారాయణస్వామి ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. పోలీసులు కేసు నమోదు. చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

కల్లు దుకాణాలపై ఎక్సైజ్ అధికారుల దాడులు..

పరిగి: మండలంలో కల్తీ కల్లు అమ్మకాలు ఎక్కువై పలువురు రోగాల బారిన పడుతుండడంతో గొరవనహళ్లికి చెందిన దళిత సమాఖ్య జిల్లా అధ్యక్షుడు నారాయణ ఇటీవల పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన స్పందనలో ఫిర్యాదు చేశాడు. దీంతో సోమవారం సంబంధిత అధికారులు గోరవనహళ్లి గ్రామానికి వెళ్లి కల్లు కేంద్రాలను తనిఖీ చేశారు. అలాగే టెస్టింగ్ కోసం శాంపిల్స్ తీసుకెళ్లిన ఎక్సైజ్ అధికారులు పరీక్షల అనంతరం కల్తీ కల్లు కేంద్రాలపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

పరిగిలో వరుస చోరీలు.. భయాందోళనలో ప్రజలు

ప్రజాశక్తి-పరిగి

ఇటీవల కాలంలో మండలంలో జరుగుతున్న వరుస చోరీలతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ఆదివారం రాత్రి శ్రీరంగరాజుపల్లిలో జడ్పీ స్కూల్ కమిటీ ఛైర్మన్, వైసిపి నాయకుడు కష్టారెడ్డి ఇంట్లో దొంగలు చోరీకి పాల్పడ్డారు. వేసవి కావడంతో ఉక్కపోత భరించలేక ఇంటికి తాళం వేసి ఇంటిపై నిద్రిస్తున్న విషయం తెలుసుకున్న దుండగులు తాళం పగులగొట్టి ఇంట్లోకి చొరబడి బీరువాలో ఉన్న రూ. 15000 నగదు తో పాటు బంగారు ఉంగరం, ఒక మొబైల్‌ను ఎత్తుకెళ్లినట్లు బాధితుడు పరిగి పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే మోద చెక్ పోస్టులో నివాసం ఉంటున్న రిటైర్డ్ ఉపాధ్యాయుడు అంజనప్ప ఇంట్లో 3 తులాల బంగారం, రూ. 50వేల నగదును దుండగులు చోరీకి పాల్పడినట్లు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ వరుస చోరీలపై పోలీసులు త్వరితగతిన చర్యలు తీసుకుని దుండగులను పట్టుకొని అరెస్ట్ చేయాలని ప్రజలు కోరుతున్నారు .

ప్రభుత్వ భూమిలో ఎర్రజెండాలు



సిపిఎం, సిఐటియు ఆధ్వర్యంలో ఎర్రజెండాలు పాతిన దృశ్యం

నల్లచెరువు: మండల పరిధి లోని కే.పూలకుంట రోడ్డులో ఉన్న ప్రభుత్వ భూమిలో ఇల్లు లేని నిరుపేదలు సిఐటి యు ఆధ్వర్యంలో ఎర్రజెండా లు పాతి గుడిసెలు ఏర్పాటు చేసుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ మాట్లాడుతూ ఇల్లు లేని నిరుపేదల కోసం 14 నెలల క్రితం ఇదే భూమిలో ఇళ్ల పట్టాల మంజూరు చేయమని రెవెన్యూ అధికారులను కోరుతూ జెండాలు పాతామని, అప్పుడు రెవెన్యూ అధికారులు అర్హులైన వారిని గుర్తించి ఇంటి పట్టాలు మంజూరు చేస్తామని చెప్పగా 194 మంది దరఖాస్తు చేసుకున్నా ఇంతవరకూ పట్టాలు ఇచ్చిన పాపాన పోలేదన్నారు. దీంతో ఇల్లు లేని నిరుపేద ప్రజలతో కలిసి జెండాలు పాతి అక్కడ గుడిసెలు వేసుకున్నామని, ఇప్పటికైనా రెవెన్యూ అధికారులు అర్హులను గుర్తించి వెంటనే పట్టాలు మంజూరు చేయాలని కోరారు. ఇప్పటివరకు మండలంలో ఒక ఇంటిని కూడా నిర్మించకపోయినా నాయకులు, రెవెన్యూ అధికారులు పట్టించుకోలేదన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి సాంబశివ, రైతు సంఘం జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రీరాములు, సిఐటియు మండల కార్యదర్శి రామకష్ణ, భవన నిర్మాణ కార్మిక సంఘం సదాశివ, బాబయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రమేష్, వివిధ గ్రామాలకు చెందిన ప్రజలు పాల్గొన్నారు.

సమస్యలపై తహశీల్దార్‌కు వినతి

పుట్టపర్తి రూరల్: పుట్టపర్తి మండల పరిధిలోని పెద్ద కమ్మవారిపల్లి బీసీ కాలనీలో నెలకొన్న సమస్యలపై సోమవారం గ్రామస్థులు తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. గ్రామంలోని బీసీ కాలనీలో 50 కుటుంబాలు నివాసం ఉంటున్నాయని, అందరికీ రేషన్ కార్డులు ఉన్నా 3 నెలల నుంచి రేషన్ బియ్యం అందలేదని, ఎండియు వాహనం గ్రామంలోకి రావడంలేదని వారు పేర్కొన్నారు. దీనికి తోడు గ్రామంలో 20 రోజులకు ఓ సారి నీరు సరఫరా చేస్తున్నారని, సిసి రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేవన్నారు. దోమలు పెరిగిపోయి అనారోగ్యానికి గురవుతున్నామని ఫాగింగ్ చేసి దోమలు నివారించాలని కోరారు. వినతి ఇచ్చిన వారిలో సిపిఐ మహిళా జిల్లా అధ్యక్షురాలు బి.జయలక్ష్మి, భారతి, నాయకులు వెంకటనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో రాక్షస పాలన

టీడీపీ జిల్లా అధ్యక్షుడు బికె పార్థసారధి

ప్రజాశక్తి -పెనుకొండ


రాష్ట్రంలో రాక్షస పాలన కొనసాగుతోందని టీడీపీ జిల్లా అధ్యక్షుడు,పెనుకొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి బి.కె.పార్థసారధి విమర్శించారు. పట్టణంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ సీఎం జగన్ ఏ వన్ ఖైదీ, ఆర్థిక క్రిమినల్, చంచల్‌గూడ జైలు పక్షి అన్నారు. అధికా పార్టీ ఎమ్మెల్యేలు, ఎంపీలపై 408కి పైగా క్రిమినల్ కేసులు ఉన్నాయన్నారు. జగన్‌తో పాటు 12 మందిపై అధికార దుర్వినియోగం, అక్రమ సంపాదన వంటి అంశాల్లో సిబిఐ 11 చార్జిషీట్లు రిజిస్టర్ చేసిందన్నారు. జగన్ అక్రమాస్తులు రూ. 43వేల కోట్లు అని సీబీఐ వెలకట్టగా, ఎన్నికల అఫిడవిట్‌లో రూ. 510 కోట్ల ఆస్తి మాత్రమే చూపించాడన్నారు. వైసీపీ ప్రభుత్వం ఏడాదికి సుమారు రూ. 10 కోట్లకు పైగా ప్రజాధనాన్ని కోర్టు మెట్లెక్కడానికి, అనేక మంది లాయర్లకు ఫీజు రూపంలో ఖర్చు చేస్తుందాన్నారు. విశాఖపట్నంలో వేల ఎకరాలు ఆక్రమించారని, అమరావతిలో వెయ్యికి పైగా ఎకరాల భూమిని దారి మళ్లించారని, రాయలసీమలో లేపాక్షి భూదందా ద్వారా జగన్ ఎవ్వరినీ విడిచిపెట్టింది లేదన్నారు. మూడున్నరేళ్ల పాలనలో మద్యం కొనుగోళ్లు, విక్రయాల ద్వారా జగన్ రూ. 41,000 కోట్ల మేర కమీషన్లు దండుకొన్నారన్నారు. మద్యపాన నిషేధం చేస్తానని చెప్పిన జగన్, మాట తప్పడమే కాక అడ్డూ అదుపూ లేని అడ్డగోలు ధరలకు రాష్ట్రంలో మద్యం క్రయవిక్రయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. కల్తీ మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మహమ్మారుల కారణంగా రాష్ట్రంలో నేరాలు, హత్యల సంఖ్య గణనీయంగా పెరుగుతూ ఉందన్నారు. మైనింగ్ మాఫియా చెలరేగిపోతోందన్నారు. నాలుగేళ్ల వైసీపీ పాలనలో టన్ను ఇసుక ధర 400 శాతం పెరిగిందన్నారు. ఇసుక విధానాలను స్పష్టం చేయకపోవడంతో భవన నిర్మాణ రంగం కుంటుపడి 30 లక్షల మంది కార్మికులు ఉపాధి కోల్పోవడంతో పాటు 60 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారన్నారు. ఇసుక మాఫియా మంత్రుల కనుసన్నల్లోనే పొరుగు రాష్ట్రాలకు తరలిస్తున్నారన్నారు. 22 మంది ఎంపీలు ఉన్నా ప్రత్యేకహోదా అంశాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావింపజేసే ధైర్యం చేయడం లేదన్నారు. సీపీఎస్ రద్దు చేయకపోగా ప్రభుత్వ ఉద్యోగులకు సకాలంలో జీతాలు చెల్లించడం లేదన్నారు. ఉద్యోగ క్యాలెండర్ విడుదల చేయలేదని, పోలీసు ఉద్యోగాలు, ఖాళీ ప్రభుత్వ పోస్టులు భర్తీ చేయలేదన్నారు. పేదలకు ఇళ్లు పంపిణీ చేయకపోగా టీడీపీ హయాంలో పూర్తయిన 11 లక్షల ఇళ్లను కూడా పేదలకు పంపిణీ చేయదానికి జగన్‌కు మనసురాలేదన్నారు. బీసీలకు కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా నిధులు ఇవ్వలేదన్నార. రాష్ట్ర ప్రజలనే కాకుండా తల్లి, చెల్లిని మోసం చేశాడన్నారు. కుటంబ సభ్యులకే న్యాయం చేయలేని వ్యక్తి ప్రజలకు ఎం న్యాయం చేస్తాడని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు చిన్న వెంకట రాముడు, రామకష్టప్ప, అశ్వర్థనారాయణ, రఘువీర చౌదరి, పాలడుగు చంద్ర, సుబ్బరాయుడు, హుజూర్, రామలింగ నాయుడు, సిద్దలింగప్ప, శ్రీనివాసులు, జావీద్, షౌకత్, పోతిరెడ్డి, గాయిత్రి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



పోస్టర్ ఆవిష్కరిస్తున్న బి.కె.పార్థసారధి, టిడిపినాయకులు

కర్ణాటకలో కాంగ్రెస్ విజయం ఖాయం

ఏపీలో ఒంటరిగా పోటీ : ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు



మడకశిరలో విలేకరుల సమావేశంలోమాట్లాడుతున్న రుద్రరాజు

ప్రజాశక్తి-మడకశిర రూరల్

కర్ణాటకలో జరుగుతున్న విధానసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక స్థానాలు కైవసం చేసుకొని అధికారం చేపట్టడం ఖాయమని ఏపీ పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు ధీమా వ్యక్తం చేశారు. ఏపీలో రాబోయే శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఒంటరిగానే పోటీ చేస్తుందని, మొదటి బి-ఫారం అనుభవజ్ఞుడు రఘువీరారెడ్డికి ఇస్తామని స్పష్టం చేశారు. మడకశిర మండలంలోని నీలకంఠాపురం గ్రామంలో మాజీ మంత్రి రఘువీరారెడ్డి అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రుద్రరాజు ను మాజీ ఎమ్మెల్యే సుధాకర్ సన్మానించారు. అనంతరం రుద్రరాజు మాట్లాడుతూ కర్ణాటకలో ఉన్న ఏపీ ఓటర్లు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిజెపి ప్రభుత్వం అన్ని విధాలా పూర్తిగా విఫలమైందన్నారు. కుల మతాల మధ్య చిచ్చు రేపుతోందని, కుట్రలు కుతంత్రాలు, హత్యా రాజకీయాలు జరుగుతున్నా పట్టించుకోవడం లేదన్నారు. నల్లధనాన్ని వెలికి తీయడంలో విఫలమైందన్నారు. అదానీ, అంబానీపై ఉన్న ప్రేమ దేశ ప్రజలపై లేదన్నారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ ప్రయివేటీకరణను కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకిస్తోందన్నారు.

ఏపీలో క్రిమినల్ పాలన :పల్లె


జగన్ చిత్రపటాలు చించి నిరసన తెలుపుతున్న పల్లె, టిడిపి నాయకులు

ప్రజాశక్తి-పుట్టపర్తి అర్బన్

రాష్ట్రంలో రాక్షస పాలన సాగు తోందని, 11 కేసుల్లో ముద్దాయి, క్రిమినల్ అయిన జగన్ పాలించడం సిగ్గుచేటని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి విమర్శించారు. సోమవారం టిడిపి నాయకులు నిరసన కార్యక్రమాలకు దిగుతారన్న సమాచారంతో పోలీసులు స్థానిక పార్టీకార్యాల యం ముందు పహారా కాచారు. దీంతో పల్లెతో పాటు నాయ కులు కార్యాలయం లోనే జగన్ చిత్రపటాలను చించి నిరసన తెలిపారు. అనంతరం పల్లె మాట్లాడుతూ నాలుగేళ్లలో జగన్ ఇసుక, మట్టి, గనులు, లిక్కర్ మాఫియా ద్వారా రూ. లక్షల కోట్లు దోచుకుంటున్నారన్నారు. రాష్ట్రంలో రూ. 10.31 లక్షల కోట్ల అప్పు చేశారని, దీంతో సగటున తలకు రూ. 1.70 లక్షల భారం పడుతోందని, ఏపీని అప్పుల రాష్ట్రంగా మార్చిన ఘనత జగన్‌కే దక్కిందన్నారు. రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ, రుణమాఫీ, డ్రిప్పు పరికరాలు, స్ప్రింక్లర్లు పథకాలు లేవన్నా, ముఖ్యంగా పంటలకు గిట్టుబాటు ధరలు లేక 3100 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకోన్నారన్నారు. నిరుద్యోగ భృతి లేదు, రంజాన్ తోఫా, సంక్రాంతి కానుక, చంద్రన్న బీమా ఇలా అన్ని పథకాలు రద్దు చేశారు. ప్రభుత్వ భవన నిర్మాణాలకు భారతి సిమెంట్ అంట కడుతున్నారన్నా రు. ఎక్కడ ఖాళీ భూమి ఉన్నా ఆక్రమించుకుంటున్నార న్నారు. విశాఖ ఉక్కును కేంద్రం ప్రయివేటు పరం చేస్తుంటే చేతగాని ప్రభుత్వం చూస్తూ ఉందన్నారు. పోలవరం పూర్తి కాలేదు. సొంత బాబాయినే హత్య చేస్తే నిందితులకు జగన్ కొమ్ముకాస్తున్నాడని ఆరోపించారు. డ్రైవింగ్ చేతగాని వారికి వాహనం ఇస్తే ఎలా నడుపుతాడో జగన్ పాలన అలా ఉందన్నారు. ప్రతిపక్షాలను పోలీసులతో అణిచివేయాలని చూస్తున్నారన్నారు. ప్రజలు ఇవన్నీ గమనిస్తున్నారని రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ కన్వీనర్ రామాంజనేయులు, రాష్ట్ర మైనార్టీ సెల్ కార్యదర్శి మహమ్మద్ రఫీ, రాయలసీమ జోనల్ కోఆర్డినేటర్ ఎల్‌విసి నరసింహులు, జిల్లా కార్యదర్శి సాలక్క గారి సామకోటి ఆదినారాయణ, జిల్లా అధికార ప్రతినిధి సాలక్క గారి శ్రీనివాసులు, నాయకులు శ్రీరామ్ రెడ్డి, పుల్లప్ప తదితరులు పాల్గొన్నారు.

ఇసుక రీచ్ నిలుపుదలపై ఆగని వైసీపీ పోరు

ప్రజాశక్తి-పరిగి


సిఐతో వాదనలకు దిగిన వైసిపి నాయకులు

జయమంగళ నదిలో ఇసుక రీచ్‌ను నిలుపుదల చేసేందుకు ఇటు ప్రజాసంఘాలు, అటు రాజకీయ నాయకుల పోరాటాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే మండల కేంద్రంలో రాజకీయ ఉనికి కోసం అధికార పార్టీ వైసీపీ నాయకులు సైతం రీచ్‌ను నిలుపదల చేయాలని వరుస పోరాటాలు చేస్తున్నా జేపీ యాజమాన్యం వెనక్కు తగ్గకపోవడం చర్చనీయాంశంగా మారింది. నిబంధనలకు విరుద్ధంగా ఇసుకను తరలిస్తున్నారని, ఉన్నతాధికారులు దీనిపై చర్యలు తీసుకుని వెంటనే రీచ్‌ను నిలిపివేయాలని సోమవారం వైసిపి మండల ప్రజా ప్రతినిధులు రీచ్ వద్దకు చేరుకునే హిటాచీ, టిప్పర్లను అడ్డుకొన్నారు. విషయం తెలిసిన వెంటనే హిందూపురం రూరల్ సీఐ కష్టారెడ్డి సంఘటనా స్థలానికి చేరుకునా నాయకులకు సర్ది చెప్పేందుకు ప్రయత్నించారు. అయినా వినకపోవడంతో మైనింగ్ అధికారుల అనుమతులు వచ్చే వరకూ రెండు రోజుల పాటు రీచ్‌ను నిలుపుదల చేస్తామని హామీ ఇవ్వడంతో వెనుదిరిగారు. ఇసుక రీచ్‌ను నిలుపుదల చేసిన వారిలో మండల వైసీపీ కన్వీనర్ నరసింహమూర్తి, నాయకులు ప్రభాకర్, మంజునాథ్ రెడ్డి, శివశంకర్, చంద్రశేఖర్ రెడ్డి, రఫిక్, మారుతి రెడ్డి, జయరాం పాల్గొన్నారు.

దుర్మార్గపు పాలనపై ప్రతిపక్షాలు ఏకంకావాలి

జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం

ప్రజాశక్తి-ధర్మవరం టౌన్


విలేకరులతో మాట్లాడుతున్న చిలకం

రాష్ట్రంలో దుర్మార్గపు పాలన ను అంతమొందించాలంటే ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకం కావాలని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. చిలకం సోమవారం తన ఇంటిలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ నాలుగేళ్ల నుంచి రాష్ట్రంలో అరాచక, దుర్మార్గపు పాలన సాగుతోందని, దీనిని అంతమొం దించడానికి ప్రతిపక్ష పార్టీలన్నీ ఏకమై రాష్ట్రాన్ని కాపాడుకుందామన్నదే జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ లక్ష్యమన్నారు. అభద్రతా భావంతోనే జగన్, మంత్రులు పవన్ కల్యాణ్‌పై నోటికి వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిస్తే వైసీపీ మంత్రులకు వచ్చిన నష్టమేమిటో అర్థం కావడం లేదన్నారు. రాష్ట్రంలో అవినీతి లేని, రౌడీయిజం లేని పరిపాలన రావాలన్నదే జనసేన ఏకైక లక్ష్యమన్నారు. మంత్రులు రోజా, పేర్ని నాని, కొడాలి నానిలు పిచ్చిపట్టినట్టు మాట్లాడుతున్నారన్నారు.

రైతులు, కార్మికుల సమస్యలపై సిఐటియు జీపుజాతా

ప్రజాశక్తి-గోరంట్ల

సిఐటియు ఆధ్వర్యంలో సోమవారం గోరంట్ల పట్టణంలో జీపు జాతా చేపట్టారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు పెద్దన్న మాట్లాడుతూ రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పిన మోడీ రైతు వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారన్నారు. దీంతో రైతులు అధిక పెట్టుబడులు పెట్టి పంటలు పండించినా గిట్టుబాటు ధర లేక రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ కార్మికులను యజమా నులకు బానిసలుగా చేసే విధంగా మోడీ ప్రభుత్వం కార్మిక చట్టాలను మార్పులు చేసిందన్నారు. దీనివల్ల కార్మికుల కు తీవ్ర అన్యాయం జరిగిందని విమర్శించా రు. కార్మికుల పని గంటలు, ఈఎస్ఐ, పిఎఫ్, తదితర హక్కు లను ప్రభుత్వం హరిస్తుందన్నారు. కార్మికులకు కనీస వేతనం రూ. 26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు వెంకటరాముడు, ఆటో యూనియన్ నాయకులు శివారెడ్డి, చంద్ర పాల్గొన్నారు.

గృహ నిర్మాణాలకు భూమిపూజ

ప్రజాశక్తి-కదిరి టౌన్: కదిరి రూరల్ మండలం కాలసముద్రంలోని జగనన్న కాలనీలో సోమవారం ఎమ్మెల్యే సిద్దారెడ్డి గృహ నిర్మాణాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల సొంతింటి కల నెరవేర్చాలన్న ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న లేఔట్లను ఏర్పాటు చేసి అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు అందజేయడంతో పాటు గృహ నిర్మాణాలను చేపట్టారన్నారు. అందులో భాగంగా నేడు జగనన్న లేఔట్లలో గృహ నిర్మాణాలకు భూమిపూజ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ, హౌసింగ్ ఏఈ, ఎంపిపిలు, జడ్పిటిసీలు, సర్పంచులు, వైస్ ఎంపీపీ లు, కో ఆప్షన్ సభ్యులు, ఎంపిటిసీలు, జెసిఎస్ ఇన్‌ఛార్జిలు, , వివిధ శాఖల చైర్మన్‌లు, డైరెక్టర్లు, మాజీ ప్రజా ప్రతినిధులు, పోలింగ్ బూత్ మేనేజర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, కన్వీనర్లు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

'స్పందన' ఫిర్యాదులపై నిర్లక్ష్యం వద్దు

పుట్టపర్తి రూరల్: జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే స్పందన కార్యక్రమంలో అందే ఫిర్యాదులకు సత్వరం పరిష్కారం చూపాలని వాటి పట్ల నిర్లక్ష్యం వహించరాదని జిల్లా ఎస్పీ మాధవరెడ్డి ఆదేశించారు. శ్రీ సత్యసాయి జిల్లా కేంద్రం పుట్టపర్తిలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఎస్పీ మాధవరెడ్డి సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించగా జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ప్రజలు అర్జీలు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ ప్రతి ఒక్కరి సమస్య అడిగి తెలుసుకొని, వారి ముందే సంబంధిత స్టేషన్ సిబ్బందితో ఫోన్‌లో మాట్లాడి సమస్య త్వరగా పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే రస్తా వివాదా లు, కుటుంబ కలహాలు, అదనపు కట్నం కోసం వేధింపులు, ఆర్థిక, ఉద్యోగ మోసాలు, భూ వివాదాలు, సైబర్ నేరాలు, తదితర సమస్యలను ఎస్పీకి విన్నవించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ కెవి రామకృష్ణ ప్రసాద్, ఎస్‌బి డిఎస్‌పి ఉమా మహేశ్వర రెడ్డి పాల్గొన్నారు

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పరామర్శ

కొత్తచెరువు: కొత్త చెరువులో ఇటీవల మతి చెందిన వారి కుటుంబ సభ్యులను, ప్రమాదంలో గాయపడిన వారిని, గడ్డివాము దగ్ధమైన కుటుంబ సభ్యులను సోమవారం పుట్టపర్తి ఎమ్మెల్యే డి.శ్రీధర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల ప్రవీణ్ కుమార్ వడదెబ్బతో, మెకానిక్ దాదాపీర్ గుండెపోటుతో మతి చెందారు. అలాగే కెంపుల లక్ష్మీదేవికి చెందిన 15 బండ్ల గడ్డి దగ్గం కాగా మాజీ ఎంపీపీ నాగమణి రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ క్రమంలో ఎమ్మెల్యే వారి వారి ఇళ్ల వద్దకు వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే లక్ష్మీదేవి, దాదాపీర్ కుటుంబ సభ్యులకు ఆర్థిక సహాయం అందజేసి ప్రభుత్వ పరంగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే వెంట వైసిపి మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి, వైసీపీ నాయకులు రెడ్డప్ప రెడ్డి, నాగరాజు, శ్యాంసుందర్ రెడ్డి, నాగభూషణ, షాజహాన్, దాల్ మిల్లు సూరి, నారాయణ, పెద్దన్న, సుబ్బారావు, భాస్కర్, వెంకటరాముడు, తదితరులు పాల్గొన్నారు.

అంకాలమ్మ ఆలయానికి కేతిరెడ్డి సుప్రియ విరాళం

బత్తలపల్లి : స్థానిక ఎస్సీ కాలనీలో నిర్మించనున్న అంకాలమ్మ ఆలయానికి సోమవారం ఎమ్మెల్యే సతీమణి కేతిరెడ్డి సుప్రియ విరాళం అందజేశారు. ఎస్సీ కాలనీకి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు అక్కిం నరసింహుడు, సహకార సంఘం డైరెక్టర్ ఈడిగ కాశప్ప, తదితరులు ఎమ్మెల్యే స్వగృహానికి వెళ్లగా సుప్రియ రూ. 50వేలు విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మునలప్ప, గంగన్న, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన సదస్సు

పుట్టపర్తి రూరల్: పర్యావరణ పరిరక్షణ, మొక్కల పెంపకంపై సోమవారం హ్యూమ న్ రైట్స్ కమిషన్ సభ్యులు డాక్టర్ భాస్కర్‌నాయుడు ఆధ్వర్యంలో మండల పరిధిలోని జగరాజుపల్లి విజ్ఞాన్ నర్సింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా భాస్కర్‌నాయుడు మాట్లాడుతూ పర్యావరణాన్ని మనం రక్షిస్తే ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నా రు. గాలి, నీరు, ఆహారం, సూర్యరశ్మి, మొక్కలు మనకి ప్రకృతి ప్రసాదించిన వరాలు అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పర్యావరణ పరిరక్షణకు కోట్లాది రూపాయలు మంజూరు చేస్తున్నా నిధులు సద్వినియోగం కాలేదని విమర్శించారు. లక్షల ఎకరాల్లో అడవులు కాలిపోతున్నాయని, దేశంలోనే రెండో కరవు జిల్లా నుంచి పక్క రాష్ట్రాలకు అక్రమంగా కలప ఎగుమతి అవుతుందని, దాన్ని అరికట్టాలని అందుకోసం విద్యార్థులు కూడా నడుం బిగించాలని కోరారు. ఈ సందర్భంగా విద్యార్థులు 500 మొక్కలు నాటడానికి సిద్ధమయ్యారు. కార్యక్రమంలో ఫ్యాకల్టీ సౌందర్య, అఫ్రీన్ తాజ్, నారాయణరెడ్డి పాల్గొన్నారు.

కటారుపల్లి సచివాలయం తనిఖీ

గాండ్లపెంట: మండల పరిధిలోని కటారుపల్లి సచివాల యాన్ని సోమవారం తాతం జగన్మోహన్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రిజిస్టర్‌ను పరిశీలించగా సచివాల య సిబ్బంది, ఇంజనీర్ అసిస్టెంట్, వెల్ఫేర్ అసిస్టెంట్ విధులకు హాజరై రిజిస్టర్‌లో సంతకాలు చేసి ఉం డటాన్ని గమనించారు. అయితే కార్యాలయంలో లేకపోవడంపై ప్రశించగా వారు సొంత పనులపై వెళ్లారని మిగతా సిబ్బంది తెలిపారు. దీంతో ఎంపీడీవో ఆగ్రహం వ్యక్తం చేస్తూ గైర్హాజరైన వారికి మెమో జారీ చేయాలని ఆదేశించారు.

ఉపాధి హామీ పనుల పరిశీలన

గాండ్లపెంట: మండల పరిధిలోని కటారుపల్లి, జురుకువారిపల్లి పంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు సోమవారం ఎంపిడీవో డి.అంజనప్ప పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన చెరువుల పూడికతీత పనులు, కందకాలు, కూలీల మస్టర్లను పరిశీలించారు. అలాగే ప్రతి కూలీకి వంద రోజులు పని కల్పించాలని, వేతనం రూ. 272 కల్పించే విధంగా చూడాలని టెక్నికల్ అసిస్టెంట్‌ను ఆదేశించారు. అలాగే 2023-24 సంవత్సరానికి మండలంలోని రైతులు పండ్ల మొక్కల పెంపకం కోసం దరఖాస్తు చేసుకోవాలని రైతులకు తెలియజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఓ మంజునాథ్, ఈసి సుబ్బారెడ్డి, టెక్నికల్ అసిస్టెంట్, కూలీలు, తదితరులు పాల్గొన్నారు

ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

ప్రజాశక్తి-కొత్తచెరువు

ప్రజల సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని టిడిపి జిల్లా అధికార ప్రతినిధి ఎస్.శ్రీనివాసులు, పట్టణ కన్వీనర్ వలిపి శ్రీనివాసులు పేర్కొన్నారు. 'ఇదేమి కర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమంలో భాగంగా సోమవారం కొత్తచెరువు బీసీ కాలనీలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకున్నారు. కాలనీలో డ్రైనేజీ సక్రమంగా లేనందున వర్షం నీరు ఇళ్లలోకి చేరుతున్నాయని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. విద్యుత్ సమస్య ఉందని, రాత్రివేళ విషపురుగులు సంచరిస్తున్నాయని తక్షణమే వీధి లైట్లు వేయించాలని కోరారు. ప్రతి ఇంటికీ వెళ్లి కరపత్రాలు పంపిణీ చేసి వారి సమస్యలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఇదయతుల్లా, సోహైల్, నాగమణి, శీన, తదితరులు పాల్గొన్నారు.

శంకరప్ప సేవలు మరువలేనివి: పల్లె

పుట్టపర్తి రూరల్: తెలుగుదేశం పార్టీకి దివంగత నేత డా. శంకరప్ప చేసిన సేవలు మరువలేనివని మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కొనియాడారు. శంకరప్ప వర్ధంతి సందర్భంగా సోమవారం మామిళ్లకుంట క్రాస్‌లోని ఆయన సమాధిని దర్శించుకుని పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లె మాట్లాడుతూ డాక్టర్ శంకరప్ప ఎలాంటి వారికైనా పార్టీలో సహాయ సహకారాలు అందించి, పార్టీ అభివృద్ధికి ఎంతో కృషి చేశారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు శ్రీరామిరెడ్డి, సోమకోటి ఆదినారాయణ, పుల్లప్ప ,విజయ్ కుమార్ రామాంజనేయులు, అంబులెన్స్ రమేష్, సాయి బాలాజీ విద్యాసంస్థల కరస్పాండెంట్ విశ్వనాథ్, మాజీ సర్పంచులు చంద్రశేఖర్ నాయుడు, కిలారి చంద్రశేఖర్ ,నీళ్ల రమణ, పెద్ద సంఖ్యలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు .

మృతుని కుటుంబానికి పరామర్శ

ప్రజాశక్తి-కదిరి

మండల పరిధిలోని పందలకుంట గ్రామానికి చెందిన లోకనాథ్ రెడ్డి మతి చెందిన విషయం తెలుసుకున్న వైసిపి సీఈసీ సభ్యులు పూల శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వెళ్లి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. వెంట ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.